**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 286 | ఆదివారం 18-05-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## వేటగాళ్ల ఉచ్చుకు పెద్దపులి బలి

**చర్మం, గోళ్లను ఎత్తుకెళ్లిన దుండగులు.. ఆసిఫాబాద్‌లో దారుణం**

**కాగజ్‌నగర్, మే 17:** కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట మండలంలోని ఎల్లూరు అటవీ ప్రాంతంలో వేటగాళ్లు అమర్చిన ఉచ్చుకు చిక్కి పెద్దపులి మృతి చెందింది. శనివారం కాగజ్‌నగర్ అటవీ డివిజనల్ కార్యాలయంలో ఫీల్డ్ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్(ఎఫడీపీటీ) శాంతారాం కేసు వివరాలను వెల్లడించారు. పెంచికల్‌పేట అటవీ ప్రాంతం సమీపంలో తిరుగుతున్న పులి ఈ నెల 13 వరకు సీసీ కెమెరాలో రికార్డయింది. 14 నుంచి అది కనిపించకపోవడంతో అటవీ సిబ్బంది వాకబు చేశారు. ఎల్లూరు అటవీ ప్రాంత సమీపంలో పులిని పాతి పెట్టినట్టు ప్రచారం కావటంతో అటవీ సిబ్బంది శుక్రవారం రాత్రి ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. అక్కడ తవ్వి చూడగా ఏడేళ్ల వయసున్న ఆడ పులి కే-8 కళేబరం దొరికింది. అది వేటగాళ్లు అమర్చిన ఉచ్చుకు బలైనట్టు అటవీ సిబ్బంది నిర్ధారించారు. పులి చర్మం, గోళ్లను వేటగాళ్లు ఎత్తుకెళ్లారు.

# మహిళల ఓట్లు మాకే

**మళ్లీ అధికారం మాదే.. కోటి మందిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యం**

**మహిళల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక కార్డులు**

**బడాబాబులు రుణాలు ఎగ్గొడుతున్నారు**

**మహిళలు క్రమశిక్షణతో తిరిగి చెల్లిస్తున్నారు**

**సహాయక సంఘాలకు రూ.లక్ష కోట్లు ఇస్తాం**

**వి-హబ్ స్టార్టప్ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి**

**డ్రగ్స్ కట్టడిలో రాష్ట్రానికి అవార్డుపై సీఎం హర్షం**



హైదరాబాద్, మే 17

గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 90 లక్షల మంది మహిళలు కాంగ్రెసకు ఓటేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కోటి మంది ఆడపడచులు తమకే ఓటేస్తారని, వారి ఓట్లతో రెండోసారి కాంగ్రెస్సే అధికారంలోకి వస్తుందని అన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన విమెన్ అంత్రప్రెన్యూర్స్ హబ్ (వి-హబ్) రాష్ట్ర స్థాయి స్టార్టప్ సదస్సు శనివారం హైదరాబాద్‌లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి.. వ్యాపార ఆలోచనలున్న మహిళలను ప్రోత్సహించే 'విమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాం', కళాశాలల్లో యువతుల కోసం 'గ్రాస్ రూట్ యూత్ ఇన్నొవేషన్ ప్రోగ్రాం'లను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "ఇందిరాగాంధీ నేతృత్వంలో దేశం ఎంతో అభివృద్ధి సాధించింది. సోనియాగాంధీ నేతృత్వంలో రెండుసార్లు యూపీఏ ప్రభుత్వం ఆర్టీఐ, ఆర్టీఏ, ఆహార భద్రత, ఉపాధి హామీ వంటి చరిత్రాత్మక పథకాలను ప్రారంభించింది. ఇందిర, సోనియా నేతృత్వంలో దేశం మహిళా సాధికారిత వైపు పరుగులు పెట్టింది. అందుకే రాష్ట్రంలోని మహిళలంతా కాంగ్రెసకే మద్ద తు పలుకుతున్నారు. వారి ఆశయాలను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తోంది" అని అన్నారు. రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ప్రభుత్వం ఆరోగ్య భద్రత కల్పిస్తుందని సీఎం చెప్పారు. వారికి యునిక్ నంబర్ గానీ, క్యూఆర్ కోడ్ గానీ ఉండే గుర్తింపు కార్డును జారీ చేసే విధానాన్ని అమల్లోకి తేవాలని సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్‌ను ఆదేశించారు. ఆరోగ్య, ఆర్థికపరమైన వివరాలతో కూడిన డేటా బేస్ తయారు చేసి అందరికీ ఆరోగ్య పరీక్షలు చేయించాలని, ప్రతి ఆరోగ్య పరీక్ష వివరాలను అందులో పొందుపరచాలన్నారు. తెలంగాణ 'ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ'ను సాధించాలంటే రాష్ట్రంలో కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలని, ఆ లక్ష్య సాధనలో భాగంగానే ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా ఒక్కో మహిళ నెలకు దాదాపు రూ.5వేల మేరకు ఆదా చేస్తున్నారని, ఆర్టీసీ కూడా లాభాల బాట పట్టిందని చెప్పారు. "ఆర్టీసీ ద్వారా నడుపుకోవడానికి మహిళా గ్రూపులకు ఇప్పటికే 150 బస్సులను కేటాయించాం. త్వరలో మరో 600 బస్సులను అందించనున్నాం. అవసరమైతే భవిష్యత్తులో మరిన్ని కేటాయిస్తాం. పెద్ద కార్పొరేట్ సంస్థలే నిర్వహించే వ్యాపారాల్లో సైతం మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నాం. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ఉత్పత్తికి మహిళా సంఘాలను ప్రోత్సహించి రాష్ట్ర విద్యుత్ శాఖ ద్వారా ఒప్పందాలు చేస్తున్నాం. హైటెక్ సిటీలోని శిల్పకళా వేదికలో మహిళా సంఘాల ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునే సౌలభ్యం కల్పించాం. ఇలా మహిళలకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నాం" అని సీఎం రేవంత్ వివరించారు. 2014 నుంచి ఇప్పటివరకు ప్రభుత్వరంగ బ్యాంకుల నుంచి రూ.17 లక్షల కోట్ల రుణాలను పలు కార్పొరేట్ సంస్థలు ఎగవేశాయని సీఎం తెలిపారు. వారికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సహకరించిందని ఆరోపించారు. బడాబాబులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు ఎగ్గొడుతుంటే.. రాష్ట్రంలోని మహిళా సంఘాలు ఎంతో క్రమశిక్షణతో రుణాలను తిరిగి చెల్లిస్తున్నారని ప్రశంసించారు. గతేడాది రూ.20 వేల కోట్ల మేరకు బ్యాంకుల నుంచి రుణాలు ఇస్తే.. ఒక్క రూపాయి ఎగవేయకుండా తిరిగి చెల్లించారని తెలిపారు. మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా స్వయం సహాయక సంఘాలు బలంగా ఉన్నాయని, పట్టణ ప్రాంతాల్లో పెద్దఎత్తున సభ్యులను ఈ సంఘాల్లో చేర్పించా లన్నారు. వి-హబ్‌ను రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నామని, వరంగల్, హన్మకొండ, పెద్దపల్లి, నల్లగొండ, వికారాబాద్ జిల్లాల్లో వి-హబ్ 'విమెన్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్'లను ఏర్పాటు చేస్తున్నామని సీఎం ప్రకటించారు. ఇతర జిల్లాల్లోనూ ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటుచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి సంజ య్ కుమార్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, పరిశ్రమల శాఖ సంచాలకులు గుర్రం మల్సూర్, వి-హబ్ సీఈవో సీత పల్లచోళ్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌తోపాటు 17సంస్థలతో వి-హబ్ ఒప్పందం కుదుర్చుకుంది.

## ఉద్యోగులను ఇబ్బంది పెడితే ఊరుకోం


**ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని బీఆర్ఎస్ నిర్ణయం**

**ఉద్యోగ సంఘాల నేతలతో కేటీఆర్, హరీశ్‌రావు భేటీ**



**హైదరాబాద్, మే 17:** లక్షల మంది ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు చెప్పారు. ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చేవరకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు పూర్తిస్థాయి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. హరీశ్‌రావు నివాసంలో ఉద్యోగ సంఘాల నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నేతలతో సమావేశం జరిగింది. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చకపోవడం, డీఏ బకాయిలు, పీఆర్సీ వంటి ప్రధాన డిమాండ్లను పట్టించుకోకపోవడం, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను కూడా సకాలంలో అందించకపోవడం వంటి విషయాలను కేటీఆర్, హరీశ్‌రావుల దృష్టికి సంఘ నాయకులు తీసుకొచ్చారు.

## భారత్ పాక్‌లు చర్చించుకోవాలి



న్యూఢిల్లీ, మే 17: సమస్యల పరిష్కారానికి భారత్,పాకిస్థాన్‌లు చర్చలు జరుపుకోవాలని రష్యా సూచించింది. ఇప్పటికే అమెరికా, చైనాలు ఇలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయగా తాజాగా ఆ జాబితాలో రష్యా చేరింది. సరిహద్దుల్లో మిలటరీ చర్యల నిలుపుదల, కాల్పుల విరమణకు ఈ నెల పదో తేదీన కుదిరిన ఒప్పందం స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపింది. ఘర్షణలు పునరావృతం కాకుండా విభేదాలను చర్చలు, సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని, రాజకీయ అంగీకారానికి రావాలని పేర్కొంది. మాస్కోలో రష్యా విదేశాంగ అధికార ప్రతినిధి మారియా జఖరోవా ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భారత్-పాక్‌ల మధ్య తలెత్తిన ఘర్షణ, అనంతరం కుదిరిన కాల్పుల ఒప్పందంపై రష్యా వైఖరి ఏమిటంటూ విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆమె ఈ సమాధానం ఇచ్చారు. రెండు దేశాల మధ్య ప్రత్యక్ష చర్చలు జరగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. చర్చలను పునఃప్రారంభించాలని అన్నారు

## చురుగ్గా 'నైరుతి'.. నేడు, రేపు మోస్తరు వానలు

**రాష్ట్రంలో వడదెబ్బకు ఇద్దరు..**

**పిడుగుపాటుకు మరో ఇద్దరి మృతి**



హైదరాబాద్, మే 17

పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో నైరుతి రుతుపవనాలు మరింత చురుగ్గా కదులుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ తెలంగాణ, పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఆది, సోమవారాల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు చాలాచోట్ల కురిసే అవకాశముందని వెల్లడించింది. మూడు రోజుల పాటు ఎండలు తక్కువే ఉంటాయని.. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3-5 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశముందని వివరించింది. కాగా, రాష్ట్రంలో వడదెబ్బకు ఇద్దరు.. పిడుగుపాటుకు మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. రెండు, మూడు రోజులుగా అక్కడక్కడ కురుస్తున్న వర్షాల ప్రభావంతో ఎండల తీవ్రత కాస్త తగ్గింది. శనివారం పెద్దపల్లి జిల్లా జూలపల్లిలో అత్యధికంగా 41.7 డిగ్రీలు నమోదైంది. నల్లగొండ జిల్లా డిండి మండలం సింగరాజుపల్లిలో పంచాయతీ పారిశుధ్య కార్మికుడు పొనుగోటి రామేశ్వర్‌రావు (60), ఖమ్మం జిల్లా తల్లాడ మండలం రామచంద్రపురంలో తొర్లపాటి దాసు (80) వడదెబ్బకు అస్వస్థత చెంది మృతి చెందారు. కాగా, మంచిర్యాల జిల్లా నెన్నెలలో అత్యధికంగా 6.9, నిజామాబాద్ జిల్లా బాల్కొండలో 5.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

# భూభారతితో భూసమస్యలకు పరిష్కారం

**రెవెన్యూ చట్టాల అధ్యయనం చేశాకే భూభారతి తెచ్చాం**

**రాష్ట్ర వ్యాప్తంగా 6వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు**

**భూభారతి అవగాహన సదస్సుల్లో మంత్రి పొంగులేటి**

**భూధార్ కార్డు శుభపరిణామం : ఎంపీ రఘునందన్**



**మెదక్, బుగ్గారం, మే 17:** భూభారతి చట్టంతో భూసమస్యలకు సత్వర, శాశ్వత పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. దేశంలోని 18 రాష్ట్రాల్లో అమలులో ఉన్న రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసిన తర్వాతే రాష్ట్రంలో భూభారతిని అమలు చేస్తున్నామని చెప్పారు. మెదక్ జిల్లా చిలప్‌చేడ్ మండలం పరిధి శీలంపల్లిలో, జగిత్యాల జిల్లా బుగ్గారంలో శనివారం నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుల్లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనలతో లక్షలాది మంది ప్రజలు, మేధావుల అభిప్రాయాలు సేకరించి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అందులో భాగంగానే శనివారం సాయంత్రం లోగా రాష్ట్రంలో 6,000 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమిస్తున్నామని, జూన్ 2 నుంచి 10,956 రెవెన్యూ గ్రామాలకు రెవెన్యూ అధికారులను కేటాయిస్తామని చెప్పారు. గతంలో కేసీఆర్ నాలుగు గోడల మధ్య కూర్చొని ధరణి అనే చట్టాన్ని తీసుకొచ్చి ప్రజలను తిప్పలు పెట్టారని విమర్శించారు. ప్రతీ వ్యక్తికి ఆధార్ ఎలా ఉంటుందో, అలానే భూధార్‌ను చట్టంలో ప్రవేశపెట్టామన్నారు. భూ భారతి చట్టం ప్రకారం సర్వే చేసి సంబంధిత మ్యాపులను పాస్‌పుస్తకంపై ముద్రిస్తే భూసమస్యలకు చరమగీతం పాడవచ్చునని వివరించారు. రానున్న రోజుల్లో రిజిస్ట్రేషన్ సమయాల్లోనే సర్వేమ్యాప్ రిజిస్ట్రేషన్‌తోపాటు దస్తావేజును కంప్యూటర్లలో నిక్షిప్తం చేసే అంశాన్ని చట్టంలో పొందుపరుస్తున్నామని వివరించారు. ధరణిలో ఏ సమస్య వచ్చినా న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చేదని, భూ భారతి చట్టం ప్రకారం ఎమ్మార్వో, ఆర్డీవో, అదనపు కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలో సమస్యలపై అప్పీలుకు వెళ్లే అవకాశం ఉందని వివరించారు. రాష్ట్రంలోని 32 మండలాలలో భూ భారతి చట్టం తీసుకొచ్చామని, జూన్2 నాటికి వాటి ఫలితాలు వస్తాయని తెలిపారు.

## దౌత్య ప్రచారానికి ఎంపీలతో 7 బృందాలు

**ఇండియా కూటమి నుంచి ముగ్గురికి నేతృత్వం**

**ప్రపంచవ్యాప్తంగా పాక్‌ను ఎండగట్టడం లక్ష్యం**



**న్యూఢిల్లీ, మే 17:** పాక్ కుతంత్రాలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు భారత్ దౌత్య యుద్ధాన్ని ఆరంభించింది. అయితే.. కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన నాలుగు పేర్లను కాదని.. ఓ బృందానికి కేంద్ర ప్రభుత్వం శశిథరూర్‌ను ఎంపిక చేయడం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. ఏడాది కాలంగా శశిథరూర్ కాంగ్రెసతో అంటీముట్ట నట్లు వ్యవహరిస్తుండడం.. ఇటీవల ప్రధాని మోదీ కూడా కేరళలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయనను పొగడడం తెలిసిందే..! ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కేంద్రం తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శశిథరూర్‌ని ఉద్దేశించి మాట్లాడుతూ.. "కాంగ్రెసలో ఉండడం వేరు.. కాంగ్రెసతో ఉండడం వేరు" అని వ్యాఖ్యానించారు. సున్నితమైన విషయాల పట్ల కేంద్ర ప్రభుత్వం ఆటలాడుతోందని మండిపడ్డారు. క్రికెట్ పరిభాషలో 'బాడీలైన్(నిబంధనలకు విరుద్ధం)'ను ఉటంకిస్తూ.. "కాంగ్రెస్ నిబంధనల ప్రకారం ఆడుతుంటే.. బీజేపీ బాడీలైన్ ఆడుతోంది" అని తీవ్రస్థాయిలో విమర్శించారు. "కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు మా పార్టీ అధ్యక్షుడు ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీని.. అఖిలపక్షం బృందాలకు పేర్లను పంపాలని కోరారు. కేంద్ర మాజీ మంత్రి ఆనంద్‌శర్మ, లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష ఉపనేత గౌరవ్ గొగోయ్, రాజ్యసభ ఎంపీ సయ్యద్ నాసిర్ హుస్సేన్, లోక్‌సభ ఎంపీ రాజా బ్రార్ పేర్లను రాహుల్‌గాంధీ ప్రతిపాదించారు. కేంద్రం మాత్రం ఏకపక్షంగా శశిథరూర్ పేరును ప్రకటించింది. ట్రంప్ మధ్యవర్తిత్వ ప్రకటనపై మోదీ మౌనం వీడడం లేదని ఎద్దేవా చేశారు. ఉగ్రవాదాన్ని ఏమాత్రం సహించబోమనే సందేశాన్ని ఐక్య రాజ్య సమితి(ఐరాస) భద్రతామండలిలోని సభ్య దేశాలతోపాటు.. ఇతర ప్రధాన భాగస్వామ్య దేశాలకు వివరించేందుకు కేంద్ర ప్రభుత్వం శనివారం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. వీరిలో నలుగురు అధికార ఎన్డీయే కూటమి, మరో ముగ్గురు విపక్ష ఇండియా కూటమి పార్టీల పార్లమెంట్ సభ్యులు. ఈ జాబితాలో శశిథరూర్(కాంగ్రెస్), రవిశంకర్‌ప్రసాద్ (బీజేపీ), బైజయంత్ పాండా(బీజేపీ), సంజయ్‌కుమార్ ఝా(జేడీయూ), కనిమొళి (డీఎంకే), సుప్రియా సూలే(ఎన్‌సీపీ-శరద్‌పవార్), శ్రీకాంత్ శిందే(శివసేన) ఉన్నారు.

## కాళేశ్వర క్షేత్రం.. భక్తజన సందోహం

**సరస్వతీ పుష్కరాలకు పోటెత్తుతున్న భక్తులు...**

**మూడో రోజు లక్ష మందికిపైగా భక్తుల రాక**

**అర్ధరాత్రి వర్షంతో ఏర్పాట్లు అతలాకుతలం**

**భూపాలపల్లి, మే 17:**
సరస్వతీ పుష్కర పుణ్యక్షేత్రమైన కాళేశ్వర క్షేత్రం భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయింది. పుష్కరాల మూడోరోజైన శనివారం లక్ష మందికి పైగా భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి రహదారులు బురదమయంగా మారినా, ఏడు కి.మీ. మేర ట్రాఫిక్ స్తంభించినా.. భక్తులు కాలినడకన పుష్కర ఘాట్లకు చేరుకున్నారు. పుణ్యస్నానాలు ఆచరించి, సరస్వతీ మాతను, కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు. వారాంతపు సెలవులు కావడంతో విద్యార్థులు మహిళలు, ఉద్యోగులు భారీగా తరలివచ్చారు. ట్రాఫిక్ స్తంభించినప్పటికీ భక్తులు లెక్కచేయకుండా కాళేశ్వరానికి తరలిరావడం గమనార్హం. ముఖ్యంగా హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ నుంచిభక్తులు పెద్దసంఖ్యలో తరలిరాగా, పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీసగఢ్ రాష్ట్రాల నుంచీ భారీ సంఖ్యలో వచ్చారు. భక్తుల సంఖ్య ఒక్కసారిగా పెరగడంతో అధికారులు రద్దీని నియంత్రించలేని పరిస్థితిని ఎదుర్కొన్నారు. అధికారులు.. వీఐపీల దర్శనాలకు ప్రాధాన్యమిచ్చి సామాన్యులను విస్మరించడంతో భక్తులు అసహనం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి, ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణరావు, ఠాకూర్ మక్కాన్‌సింగ్ తదితరులు శనివారం పుష్కర స్నానం చేసి కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అంతకుముందు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, ఆయన సోదరుడు ప్రసాద్.. వారి పితృదేవతలకు పిండ ప్రదానం చేసి గోదావరిలో తర్పణం వదిలారు. అలాగే ముక్తీశ్వరాలయంలో భట్టి కుటుంబ సభ్యులు కాలసర్పదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. కాళేశ్వరాలయంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి తుమ్మల మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో పాడిపంటలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

# అకాల వర్షాలు వస్తున్నందున ధాన్యం తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**పండించిన ప్రతి గింజ కొనుగోలు చేసి అన్నదాతలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం**

**పల్లె దవాఖానల్లో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**



**తొవ్వ, నెల్లికుదురు, మే 17**

ఇటీవల జిల్లాలో కురుస్తున్న అకాల వర్షాలు దృష్ట్యా ధాన్యం కొనుగోలు, తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మండల కేంద్రమైన నెల్లికుదురు తోపాటు, మదనతుర్తి, ఎర్రబెల్లిగూడెం వద్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్బంగా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వహిస్తున్న రిజిష్టర్ లను పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని, కొనుగోలు కేంద్రాలలో సరిపడా గన్ని బ్యాగులు, టార్పాలిన్ లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వాతావరణ మార్పు దృష్ట్యా అకాల వర్షాలు సంభవించే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్దంగా ఉండాలని సూచించారు,ప్రభుత్వ సూచించిన ప్రకారం రైతుల నుంచి ధాన్యం సేకరించడం జరుగుతుందని రైతులు ఎలాంటి ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు, ధాన్యం కొనుగోళ్లు, రవాణా చేయు సందర్భంలో కేంద్రాల నిర్వహకులు సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్స్, ప్రతి ఒక్కరూ అప్రమత్తతతో ఉండాలన్నారు,గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో ఈ సంవత్సరం అధిక దిగుబడి ఉన్నందున అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు , తదితర అంశాలపై జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుందని తెలిపారు,క్లస్టర్ అధికారులు, తహసిల్దార్లు సంబంధిత కేంద్రాల వద్ద ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, సందర్శిస్తూ డిమాండ్ కనుగుణంగా లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు, ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, వేసవి తీవ్రత నేపథ్యంలో కేంద్రాల వద్ద త్రాగునీరు సౌకర్యం కల్పించాలని, వైద్య సౌకర్యాలు ఓ ఆర్ ఎస్, తదితర మందులను అందుబాటులో ఉంచుకోవాలని కోరారు,అనంతరం ఎర్రబెల్లి గూడెం సబ్ సెంటర్ ని తనిఖీ చేశారు. సబ్ సెంటర్ లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అక్కడ పనిచేస్తున్న సిబ్బంది పనితీరు, తనిఖీ చేసి ప్రస్తుత వేసవికాలం నేపథ్యంలో ప్రజలకు ఓఆర్ఎస్ , మందులు సిద్ధంగా ఉంచుకోవాలని ఎండ తీవ్రత వడగాలులు పై అవగాహన కల్పించాలని సూచించారు,జిల్లా కేంద్రం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) , కె.వీరబ్రహ్మచారి, ధాన్యం కొనుగోళ్లపై అందుబాటులో ఉంటారని ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఈ సమస్యలు వచ్చిన వెంటనే సంప్రదించాలని ఆయన కోరారు, ఈ సందర్శనలో నెల్లికుదురు మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యానవన అధికారి జీనుగు మరియన్న, స్థానిక తహసిల్దార్ కోడి చింతల రాజు, సహకార సంఘాల సీఈవోలు బంధారపు యాదగిరి గౌడ్, పులి సుభాష్, రైతులు తదితరులు ఉన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి అన్నదాతలను ఆదుకోవాలి

**సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు**

**ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సిపిఎం మండల బృందం**



**తొవ్వ, నెల్లికుదురు, మే 17**

కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసి అన్నదాతలను ఆదుకోవాలనిసిపీఎం మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండలంలోని ఆలేరు, మునీగలడు, నెల్లికుదురు కొనుగోలు కేంద్రాలను సిపిఎం జిల్లా నాయకులు బాబుగౌడ్ తో పాటు మండల నాయకులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉండబడిన కొనుగోలు కేంద్రంలోనే దాన్యం బస్తాలు కాంటలు పెట్టి నిల్వ ఉన్నాయన్నారు మిగతా ధాన్యరాశులు వాటిని తూర్పార పట్టడానికి మిషన్లు తక్కువ ఉండడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే ధాన్యాన్ని తూర్పర పటడటానికి మరొక రెండు మిషన్లు సమకూర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే దాన్యం తరలించడానికి లారీలను ఎక్కువ మొత్తంలో సమీకరించి తరలింపు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు సకాలంలో మిషన్లు వాహనాలు సమకూర్చున్నట్లయితే రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాయిలి వెంకన్న, ఆకుల ఎల్లయ్య, మద్ది రాములు, కే ఐలయ్య, సాయిలు, మల్లికాంబ, జయమ్మ, ఆకుల వెంకన్న, చంద్రమ్మ, రజిత, జక్కుల సోములు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతం దిశగా జాగృతి నూతన కమిటీల నియామకం

**రాష్ట్ర కన్వీనర్ మరిపెల్లి మాధవి , - ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటన**



**తొవ్వ ప్రతినిధి ,మే 23:**

తెలంగాణ రాష్ట్రం లో ప్రజలను జాగృతం చేసి సంస్కృతి సంప్రదాయాలు పునర్జీవనం దిశగా ఏర్పడిన జాగృతి ప్రజల మద్య మరిన్ని కార్యక్రమాల దిశగా అడుగులు వేస్తున్నారు దీనిలో భాగంగా రాష్ట్ర జాగృతి నూతన కమిటీలను ఏర్పాటు చేశారు ఆసంస్థ అధ్యక్షురాలు ,ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి సంస్థాగత నిర్వహణలో భాగంగా ఆరుగురికి కీలక బాధ్యతలు అప్పగిం చారు. నూతన బాధ్యులు సంస్థ బలోపే తానికి, ఆశయాల సాధనకు శక్తివంచనలేకుండా కృషి చేయాలని చేయాలని. .తక్షణమే వీరి నియమకాలు అమలులోకివస్తాయని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు.తెలంగాణ జాగృతి మహిళా సమాఖ్య రాష్ట్రకన్వీనర్ గా మరిపెల్లి మాధవి, యువజన సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ ఎదురుగట్ల సంపత్ గౌడ్, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ అప్పల నరేందర్ యాదవ్, విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ జానపాటి రాము యాదవ్, యువజన సమాఖ్య హైదరాబాద్ కన్వీనర్ పరకాల మనోజ్ గౌడ్ నియ మించినట్లు కవిత ప్రకటన విడుదల చేశారు

# క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలి

**మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు తిమ్మాపురం మహేందర్ రెడ్డి**



**యాదాద్రి జిల్లా రామన్నపేట తోవ్వ, మే17:**

క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు పోటీల్లో పాల్గొనాలని మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు,వెల్లంకి ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి కోరారు.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదిన సందర్భంగా యువ నాయకులు వేముల విపుల్ ఆధ్వర్యంలో నకిరేకల్ లో నిర్వహించబోయే జిల్లాస్థాయి వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ టోర్నమెంట్ లో ఆసక్తి గల క్రీడాకారులు ఈరోజు ఆఖరి తేదీ కావున రిజిస్ట్రేషన్ చేసుకొని క్రీడలలో పాల్గొనాలని అన్నారు.రిజిస్ట్రేషన్ కు సంప్రదించవలసిన నెంబర్లు 8008327576, 6304194634 నెంబర్లకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని యువత, క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని క్రీడా నైపుణ్యం పెంపొందించుకోవాలని తెలిపారు.

# నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ సంస్థాగతసన్నాహకఎన్నికల సమావేశం

**ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి - డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ**




**తొవ్వ, ప్రతినిధి, నెక్కొండ, మే17:**

నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ సంస్థాగత అన్నా కాదు నీ కల సమాజం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, పిసిసి పరిశీలకులు, ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్, మేడిరవిచంద్ర, డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొనడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను శ్రమను బట్టి గుర్తిస్తుందని పార్టీ నాయకులు, కార్యకర్తల ఏకాభిప్రాయంతొనే స్థానిక సంస్థ ఎన్నికలలో అభ్యర్థులకు టికెట్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్పష్టం చేశారు. అదేవిధంగా ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే నర్సంపేట నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలంగా, ఏకతాటిపై ఉందని అన్నారు. డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో మాధవరెడ్డి సీనియర్ నాయకులు వారికి అధిష్టానం తగిన స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ పదవులు చేపట్టిన వారు కార్యకర్తలను సమన్వయం, నాయకులను సమన్వయం చేసుకుని మరింత మెరుగ్గా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు దేవేందర్ రావు, మైలవరం జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, చెన్నారావుపేట, నెక్కొండ మండల అధ్యక్షులు, ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, వర్కింగ్ ప్రెసిడెంట్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, యువజన మండల అధ్యక్షులు, మండల యువజన నాయకులు, సీనియర్ నాయకులు, మరియు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసంలో సిబిల్ స్కోర్ నిబంధనను తొలగించాలి

**తెలంగాణ గిరిజన సంఘం(టీజీఎస్)జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్**



**తొవ్వ,గార్ల మే 17**

తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో భాగంగా ఏర్పాటు చేసిన రాజివ్ యువ వికాస పథకంలో సిబిల్ స్కోర్ నిబంధనను ఎత్తివేయాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ డిమాండ్ చేశారు. అనం తరం గార్ల మండల ఎంపీడీవో కి తెలంగాణ గిరిజన సంఘము (టీజీఎస్) ఆధ్వర్యంలో శనివారం రోజు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హరినాయక్ పాల్గొని మాట్లాడుతూ నిరుద్యోగ యువత యువకులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక అనేక విధాలుగా మానసిక క్షోభకు గురవుతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించి నిరుద్యోగ యువతీ యువకులకు 4 లక్షలలో సబ్సిడీపై రుణం ఇవ్వాలని నిర్ణయించడం అభినందనీ యమన్నారు. అదే సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సిబిల్ స్కోర్ ప్రతిపాదికన రుణాలు మంజూరు చేయాలని ప్రకటించడం ఆస్యస్పదమన్నారు. సిబిల్ స్కోర్ నిబంధన పెట్టడం వల్ల 80 శాతంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరుద్యోగ యువతీ యువకుల ఉపాధి అవకాశాలను దెబ్బతీసే విధంగా ముఖ్యమంత్రి ప్రకటించడం బాధాకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సివిల్ స్కోర్ ప్రతిపాదికన రుణాలు ఇవ్వాలని ప్రకటించడం, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సిబిల్ స్కోర్ లేదని ప్రకటించడం ప్రభుత్వ ద్వంద విధానాలకు అద్దం పడుతుందన్నారు. ముఖ్యమంత్రి ఒక తీరు, ఉప ముఖ్యమంత్రి మరో తీరు ప్రకటించడం పట్ల నిరుద్యోగ యువత యువకులు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజీవ్ యువ వికాస పథకంలో అవినీతి అక్రమాలకు రాజకీయ జోక్యానికి తావు లేకుండా పారదర్శకతతో వ్యవహరిస్తూ అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దీనిపై స్పష్టమైన ప్రకటన చేస్తూ సిబిల్ స్కోర్ నిబంధనను ఎత్తివేసి నిరుద్యోగ యువతీ యువకులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు భూక్యా పుల్సింగ్, రునువాల్ రాజేష్, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి



**తొవ్వ, ప్రతినిధి, చెన్నారావుపేట, మే17:**

చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామం మాజీ ఎంపిటిసి మైదం తేజ, నరసయ్య దంపతుల కుమారుడు మైదం శ్రీకాంత్, సుప్రీయవివాహ రిసెప్షన్లో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ కేతుడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మందయ్యాకయ్య గౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధిన రమేష్, తప్పేట రమేష్, మండల యూత్ అధ్యక్షులు బండి హరీష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మొహమ్మద్ అమిరుద్దీన్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చిక కుమార్ స్వామి, మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు, మాజీ సర్పంచ్ మందటి కుమారస్వామి, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య, గొట్టే శివ, తలబోయిన రాజు, రెడ్డబోయిన రాజు, మైదం రాము, తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో ప్రోగ్రాం

## రైతులకు పలు సూచనలు

**తొవ్వ,కేసముద్రం, మే 17:**

కేసముద్రం రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అను ప్రోగ్రాం ద్వారా రైతులకు శాస్త్రవేత్తలు శనివారం నాడు పలు సూచనలు చేయడం జరిగింది . ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులకు ఈ విధమైన సలహాలు చేయడం జరిగింది..తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుకోవాలి..అవసరమేరకు మందులను పిచికారి చేసి మేలా ఆరోగ్యాన్ని కాపాడాలని.విత్తనాలుపురుగు మందుల మరియు ఎరువుల రసీదులు భద్రపరుచుకోవాలి..సాగునీటిని ఆదా చేసుకోవాలి.పంట మార్పిడి చేసుకోవాలి..చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడుకోవాలి. .పచ్చిరొట్ట ఎరువులు,పశువుల పెంట,చెరువు మట్టి వలన కలిగే ఉపయోగాలు..వారు మాట్లాడుతూ వచ్చే వానకాలం సీజన్ 2025 -26గాను వివిధ పంటలలో సాగు చేసే వివిధ రకాల విత్తనాలు మరియు మేలైన యాజమాన్య పద్ధతులు,వరి పంటలో నేరుగా విత్తనాలు వెదజల్లి మంచి దిగబడులు పొందే మీద సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.రైతులు పురాతన మూస పద్ధతులను విడనాడి,నూతన వ్యవసాయ పద్ధతులను అనుసరించి, ఖర్చులను తగ్గించి మంచి దిగబడులు,పొందాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కెవికె మల్యాల ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, డాక్టర్ ఎస్ మాలతి,ప్రాథమిక వ్యవసాయ సహాయ సహకార సంఘం దన్నసరి అధ్యక్షులు మర్రి రంగారావు,సహాయ వ్యవసాయ సంచాలకులు మహబూబాబాద్ డివిజన్ అజ్మీరా శ్రీనివాసరావు,కె వి కె మల్యాల శాస్త్రవేత్తలు డాక్టర్ రాంబాబు,డాక్టర్ క్రాంతి కుమార్,మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి. వెంకన్న,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు,తోట వెంకన్న, ఆయా గ్రామాల అభ్యుదయ రైతులు,మండలంలోని ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు,రాజేందర్, శ్రీనివాస్,రవివర్మ,సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించాలి



**యాదాద్రి జిల్లా: వలిగొండ: తొవ్వ ప్రతినిధి :మే 17**

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. శనివారం వలిగొండ మండల పరిధిలోని ప్రొద్దుటూరు, ఏదుళ్లగూడెం లలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, నాతాళ్లగూడెంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు.

ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొనుగోలు చేసిన ధాన్యం ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రాల్లో నిల్వ ఉంచట్టానికి వీలులేదని, వెంటనే మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులతో మాట్లాడుతూ ధాన్యం తడిసిపోకుండా ముందస్తుగా రాశులపై టార్పాలిన్స్ ఏర్పాటు చేసుకోవాలని, ప్యాడి క్లీనర్ ల తో ధాన్యాన్ని శుభ్రపరిచి నాణ్యత గల ధాన్యాన్ని విక్రయించాలని వారికి సూచించారు . రైతులు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యం తేమశాతాన్ని పరిశీలించాలని, సదరు రైతు వివరాలతో రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అలసత్వం వహించొద్దని అన్నారు. ధాన్యం ఎగుమతి అయినా వెంటనే ట్రక్ షీట్ కట్ చేసీ రికార్డులలో నమోదు చేయాలని అన్నారు. ఆయన వెంట వెంట రెవెన్యూ అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

## ఎన్నికలు పెట్టకపోవడంతో గ్రామా పాలన కుంటు పడింది

### కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నీటి మూటలే బి ఆర్ ఎస్ నాయకులు యాదగిరి గౌడ్

**తొవ్వ ,మంచాల ,మే 17:**



కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకపోవడం తో గ్రామా ల్లో పాలనా కుంటుపడిందని ప్రజల కనీస వసతులు లేవని వేసవిలో మంచినీరు లేక తల్లడిల్లి పోతున్నారని బి ఆర్ ఎస్ నాయకులు యాదగిరి గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు . శనివారం తొవ్వ ప్రతినిధి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అలవికాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు . బంధు , రైతు భరోసా కల్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం ఎక్కడ అని ప్రశ్నిం చారు . కాంగ్రెస్ పాలన ఎక్కడేసిన గొంగళి అక్కడనే ఉన్నదని అభివృద్ధి శూన్యం అని ఎండగట్టారు . రాబోయే స్థానిక ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని తక్షణమే స్థానిక ఎలక్షన్లు పెట్టి ప్రజల అభివృద్ధిని చూసుకోవాలని డిమాండ్ చేశారు .

# పోలీస్ స్టేషన్లు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలుగా మారిపోయాయి

**అక్రమ కేసులు పెడితే ఊరుకునేది లేదు**

**కాంగ్రెస్ పాలనాలో ప్రజలు గోస పడుతున్నారు**

**ప్రజా సమస్యలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన**

**మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**



**తొవ్వ , మునుగోడు ,మే 17:**

కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర గోస పడుతున్నారని స్థానిక సంస్థల ఎన్నికలు లేక సర్పంచుల పదవి కాలం ముగిసి గ్రామా పాలనా కుంటుపడిందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు ,శనివారం చౌట్టుపాల్ మున్సిపాలిటీలో పరిధిలో పలు వార్డు లను సందర్శించారు పట్టణంలో మధ్యలో ఆగిపోయిన రోడ్లు, డ్రైనేజీ పనులు పరిశీలించారు అదేవిధంగా కొనుగోలు చేయకుండా ఆగిన , వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం తీరు అధికార యంత్రాంగంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.వరి కొనుగోలులో నిర్లక్ష్యం, ఇందిరమ్మ గృహాల్లో అవకతవకలు, రేషన్ కార్డుల్లో అవకతవకలు కాంగ్రెస్ అసమర్థ పాలనా గుర్తు చేస్తుందన్నారు , ప్రజలు నిరంతరం తిరిగే సర్వీస్ రోడ్డు పనులు ఆపివేయడంతో చిన్న వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డ్రైనేజీలు పూర్తిగా ధ్వంసమై ప్రజలు కష్టపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు బిఆర్ ఎస్ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని, పోలీస్ శాఖలు పార్టీ కార్యాలయాల్లా మారిపోయాయని ఆరోపించారు."కార్యకర్తలు భయపడొద్దు నేనున్నా" అంటూ పార్టీ శ్రేణులకు ధైర్యం, భరోసా ఇచ్చారు.టిఆర్ఎస్ పార్టీ కోసం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పార్టీ అ ప్రజాస్వామిక విధానాల మీద పోరాడుతున్న పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా కాలుకు ముల్లు గుచ్చుకున్న తన నోటితోని ఆ ముల్లుని తీసివేసే విధంగా తాను కార్యకర్తలకు సేవ చేస్తానని వాళ్లని కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారుఅధికార పార్టీని అభివృద్ధి చేయమని కోరితే నాయకులు మాత్రం కంపెనీల వెంట అడ్డగోలుగా దోచుకుంటున్నారని ఆయన తెలిపారు...బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ విభాగం యువజన అధ్యక్షులు, తూర్పునూరి నరసింహ గారి మీద అక్రమ కేసులు బనాయిస్తే న్యాయపరంగా పోరాడి బయటకు వచ్చారని ఇలాంటి అక్రమ కేసులతో బీఆర్ఎస్ పార్టీ నాయకులను భయపెట్టలేరని ఆయన పేర్కొన్నారు...



## పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం అంజయ్య జన్మదినా వేడుకలు




**తొవ్వ , సంస్థాన్ నారాయణపూర్ ,మే 17:**

సంస్థాన్ నారాయణపూర్ మండలంలోని పుట్టపాక గ్రామంలోశ్రీ యాదాద్రి అనాధాశ్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం అంజయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆశ్రమం ట్రస్ట్ వ్యవస్థాపకులు వర్గాల చంద్రశేఖర్ మాట్లాడుతు పద్మశ్రీ అంజయ్య 70 వసంతాలు పూర్తి చేసుకొని మార్గదర్శిగా నిలిచారని అయన సహకారం తో ఆశ్రమానికి ఒక రూము ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆశ్రమ గౌరవ అధ్యక్షులు గజం రాములు విశిష్టానంద కార్యదర్శి రావిరాల మల్లేష్ చుంచు రంగారావు ,కేషు రెడ్డి యాదవ రెడ్డి రచ్చ బుచ్చయ్య పద్మశాలి సంఘం అధ్యక్షులు గజం హనుమంతు ఐటి పాముల శంకర్ చిట్యాల వెంకటేశం గజం వెంకటేశం రచ్చ బుచ్చయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల్లో చేతివాటం

### బాధితులతో క్యాంప్ ఆఫీస్ కి వెళ్తాం :బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వేణు




**కొత్తగూడ మే 17 తొవ్వ:**

ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కు గోల్ మాల్ పై కొత్తగూడ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో బి ఆర్ఎస్ పార్టీ విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు మాట్లాడుతూ సీతక్క సైన్యం పేరుతో తిరుగుతూ కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు అమాయక ప్రజలను చూసి ప్రభుత్వం నుండి వచ్చినటువంటి ( సీఎం ఆర్ ఎఫ్ ) చెక్కులు పక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.గత ప్రభుత్వ హయాంలో అర్హులైన వారికి సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు ప్రతి పేదవానికి అందజేశామని గుర్తు చేశారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పుడున్న పాలక ప్రభుత్వంలో సీతక్క సైన్యంగా తిరుగుతున్న నాయకులు కమిషన్ల కోసం కకృతి పడుతున్నారు.పేద గిరిజనుల దగ్గర దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు.గతంలో ప్రభుత్వ హయాంలో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులపై మాజీ సీఎం కేసీఆర్ ఫోటో ఉండడంతో మళ్లీ ఆ చెక్కులను రీసైక్లింగ్ చేసి లబ్ధిదారులకు అందజేయకుండా అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రతి ఒక్కరిని కోటీశ్వరులని చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తుందని గొప్పలు చెప్పిన మంత్రి సీతక్క నియోజకవర్గం లోనే ఇలాంటి అక్రమాలు చేస్తే ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని అన్నారు. కొత్తగూడ మండలం ఏదులపల్లి గ్రామానికి చెందిన బొమ్మినేని సోమయ్యకు సీఎంఆర్ఎఫ్ లో 45000 మంజూరు కాగా ఆ విషయం అతనికి తెలియదు.అది గమనించిన స్థానిక కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు కోనాపురం గ్రామానికి చెందిన బత్తుల సోమయ్య అకౌంట్లో వేసి అతనికి 5వేలు ఇచ్చి 40 వేల రూపాయలు నాకు తెలియకుండా తీశాడని సోమయ్య ఆరోపించాడని అన్నారు.ఇప్పటికైనా న్యాయం చేయకపోతే గిరిజనులతో కలిసి మంత్రి క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని అన్నారు.అదే విధంగా నాసిరకం పనులు చేసి బిల్లు తీసుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ ను కలిసి నాసిరకం పనులు చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈసం సాయికిరణ్. అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్ బానోత్. మాజీ ఎంపీటీసీ ననుబోతుల లింగన్న. మాజీ వైస్ ఎంపీపీ పూల యాదగిరి. మాజీ సర్పంచ్ రమేష్ నాయక్.భూపతి తిరుపతి.అజ్మీర రవి నాయక్.సింగల్ విండో డైరెక్టర్ గజ్జి కొమరెల్లి.మండల ముఖ్య నాయకులు, గజ్జి రామన్న.దానం నారాయణ. దానం వెంకన్న. గజ్జి యాదగిరి. గుగులోత్ శ్రీను. సురేష్ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు లారీల కొరతను నివారించి కొనుగోలును పూర్తి చేయాలి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి



**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తొవ్వ ప్రతినిధి : మే 17**

దాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, లారీల కొరతను నివారించి కొనుగోలును వేగవంతం చేసి పూర్తి చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిరిపురం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి అనంతరం రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకొని మాట్లాడుతూ సిరిపురం కొనుగోలు కేంద్రంలో గన్నీ బ్యాగుల కొరతతో రెండు రోజులు కాంటాలు ఆగాయని దీని మూలంగా హమాలీలు కూడా పని దొరకక ఖాళీగా ఉండాల్సివాస్తుందని అన్నారు. 10వేల గన్నీ బ్యాగులు కావాలంటే కేవలం 5వేల బ్యాగులు మాత్రమే పంపుతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యం పోసి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో పట్టాల కిరాయి పెరిగి, వర్షాలకు దాన్యం నానీ రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. కొనుగోలు కేంద్రానికి ఒకే లారీ రావడంతో కొనుగోలు ఆలస్యమవుతుందని అదనంగా లారీ పంపి మార్కెట్ అయిపోయిన దగ్గర హమాలీలనుదాన్యం నిల్వ ఉన్న దగ్గర ఉపయోగించు కోవాలని నిర్వాహకులను కోరారు. లోడ్ చేసిన లారీని 12గంటల్లో అన్లోడ్ చేసి కాంటా పడిన రైతులకు 48 గంటల్లో ఖాతాల్లో డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు.వాతావరణం మార్పులను దృష్టిలో పెట్టుకొని వెంటనే పై అధికారులు దృష్టిలో పెట్టుకొని కొనుగోలును వేగవంతం చేసి,పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి.మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్,రైతు సంఘం నాయకులు అంబటి సురేందర్ రెడ్డి, దోమలపల్లి నర్సింహా, దాడి మల్లారెడ్డి, కునూరు గణేష్, బైరెడ్డి మల్లారెడ్డి, అంబటి యాదిరెడ్డి, మార్త భూపాల్, రైతు ఎగ్గే మల్లయ్య పాల్గొన్నారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

**విలేకరులు కావలెను**
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు
సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.

తొవ్వ
సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి
ఆదివారం 18 మే 2025 | పేజీలు 2

# పులికి రక్షణేది?



**కాగజ్‌నగర్, మే 17:** అడవికి రాజు పెద్దపులి.. వర్తమానంలో పులికే రక్షణ లేకుండా పోతోంది. పట్టించుకోవాల్సిన అటవీ శాఖ అధికారులు మీనమేషాలు లెక్కిస్తుండటంతోనే పులులు హతమవుతున్నాయనే ఆరోపణలున్నాయి. అటవీ ప్రాంతంలో వేటగాళ్లను పోనీయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు అటవీ శాఖ అధికారులు ప్రకటనలు చేస్తున్నప్పటికీ అవి ప్రకటనలకే పరిమితమవుతున్నాయన్న ఆరోపణలున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతోనే పులులు హతమవుతున్నట్టు వన్యప్రేమికులు పేర్కొంటున్నారు. ఈఏడాదిలోనే సిర్పూరు నియోజకవర్గంలో మూడు పులులు హతం కావటం సర్వత్రా చర్చకు దారితీస్తోంది. రెండురోజుల క్రితం పెంచికల్‌పేట మండలం ఎల్లూరు అటవీ ప్రాంతంలో పెద్దపులిని చంపేసి ఖననం చేసినట్టు వచ్చిన పుకార్లపై అటవీ శాఖ అధికారులు శుక్రవారం రాత్రి నుంచి విచారణ చేపట్టి పెద్దపులిని చంపేసినట్టు నిర్ధారణ చేశారు. పెంచికల్‌పేట అటవీ ప్రాంతం సమీపంలో తిరుగుతున్న పులి ఈ నెల 13 వరకు సీసీ కెమెరాలో ట్రాప్ కాగా, 14 నుంచి కన్పించకుండా పోయింది. అప్పటికీ ఈ విషయాన్ని అటవీ శాఖ అధికారులు వాకాబు చేసి మహారాష్ట్ర అటవీ శాఖ అధికారులతో సంప్రదింపులు చేశారు. ఈ నెల 15న పులిని చంపినట్టు, ఖననం చేసినట్టు వచ్చిన పుకార్లపై విచారణ జరుపటంతో వేటగాళ్ల అమర్చిన ఉచ్చుకు బలైనట్టు నిర్ధారణకు వచ్చారు. మృతి చెందిన పులి కళేబారాన్ని బయటికి తీయగా, చర్మాన్ని, గోళ్లను అపహరించుకుపోయారు. ఏడు సంవత్సరాలు వయస్సు ఉన్న ఆడ పులిగా గుర్తించారు. వన్యప్రాణల వేట కోసం ఈ అటవీ ప్రాంతంలో ఉన్న విద్యుత్ వైర్లకు ఉచ్చు బిగించటంతోనే పులి మృతి చెందినట్టు అధికారులు నిర్ధారణకు వచ్చారు.

- వేటగాళ్ల ఉచ్చుకు ఎల్లూరు అటవీ ప్రాంతంలో పెద్దపులి మృతి
- విచారణ జరుపుతున్న అటవీ శాఖ అధికారులు, అదుపులోకి ఆరుగురు అనుమానితులు

# వారిపై ఉక్కుపాదం మోపాలి..

## సీఎం రేవంత్‌రెడ్డి వార్నింగ్



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో ఇవాళ(శుక్రవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. వానకాలం పంటలకు సన్నద్ధమవ్వాలని, రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. నకిలీ విత్తనాల అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఎరువుల కొరత లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఇందుకు సంబంధించి అన్ని జిల్లాల కలెక్టర్లతో మాట్లాడాలని సీఎస్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సరిహద్దుల్లో విత్తన రవాణాపై నిఘా పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రైతులను మోసగాళ్ల నుంచి రక్షించాలని ఆదేశించారు. విత్తనాలపై కలెక్టర్‌లు, ఎస్పీలతో సమన్వయం చేయాలని సూచించారు. వానలు ముందుగానే కురిసే అవకాశాలు ఉన్నాయని అన్నారు. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లూజ్ విత్తనాలు కొనొద్దని.. ప్యాక్‌తోనే కొనాలని సూచించారు. విత్తన ప్యాకెట్, బిల్‌ను భద్రపరచాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. నకిలీ విత్తనాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని అన్నారు. ఈ సీజన్‌లో వరి, పత్తి సాగు విస్తీర్ణం పెరుగుతుందని చెప్పారు. అవసరమైనన్ని విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. కాగా.. నాంపల్లి హజ్‌హౌస్‌లో హజ్‌కు బయలుదేరే యాత్రికుల బస్సుల ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమం నిర్వహించారు. నాంపల్లి హజ్‌హౌస్ వద్ద హజ్‌కు బయలుదేరే యాత్రికుల బస్సును జెండా ఊపి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు అసదుద్దీన్ ఓవైసీ, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

# వారిని ఇబ్బందులు పెట్టొద్దు..

## అధికారులకు మంత్రి సీతక్క క్లాస్



హైదరాబాద్: ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారని మంత్రి సీతక్క అన్నారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకో వాలని ఆదేశాలు జారీ చేశారు. శనివారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ములుగు నియోజకవర్గానికి సంబంధించి ఏజెన్సీ ప్రాంతాల్లో నూతన రోడ్లు, ప్రభుత్వ భవనాల నిర్మాణం, పెండింగ్ పనులు, పనుల పురోగతిపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీసీసీఎఫ్ డాక్టర్ జి.అపర్ణ, ములుగు, మహబూబాబాద్ డీఎఫ్ఓలు, ఐటీడీఏ ఇంజనీర్లు, అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. అటవీ చట్టాలు, అభయారణ్య చట్టాలకు లోబడి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గుడులు, బడులు, ఆస్పత్రులు, కనీస మౌలిక సదుపాయాల కల్పనకు ఆర్వోఎఫ్ఆర్ చట్టం అడ్డుకాదని మంత్రి సీతక్క గుర్తు చేశారు.

# రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలు అందించాలి

**– పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చెల్పూరి రాము**



**జమ్మికుంట, మే 17 :**
రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచాలని తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చెల్పూరి రాము అధికారులను కోరారు. జమ్మికుంటలో శనివారం ఆయన మాట్లాడుతూ ఈసారి రుతుపవనాలు ముందే వస్తుండటంతో రాష్ట్రంలోనూ వర్షాలు ముందుగానే కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చేసిన సూచనలను ఆసరాగా చేసుకుని, రాష్ట్రంలో నకిలీ కంపెనీలు డబ్బు సంపాదన ధ్యేయంగా కల్తీ విత్తనాలు తయారు చేస్తూ సప్లై చేస్తున్నాయని అధికారులు వాటిని అడ్డుకట్ట వేసి రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలను అందించాలని కోరారు.. కల్తీ పత్తి విత్తనాలు రైతులు రైతులు పెట్టి దిగుబడి రాక రైతులు ఆత్మహత్య చేసుకునే ప్రమాదం ఉందన్నారు.. వికారాబాద్ జిల్లా కొండగల్ మండలం అంగడి రాయచూరులో శుక్రవారం సుమారు 40 లక్షల విలువైన 20 క్వింటాల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు సాధనం చేసుకున్నారు గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయశాఖ, పోలీస్, టాస్క్ ఫోర్స్, అధికారులు దాడులు నిర్వహించాలని కోరారు. రైతులకు నష్టం కలిగించే నకిలీ విత్తనాలు, ఎరువులు, క్రయ విక్రయాలు చేసే వ్యాపారుల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి సూచించారు.

# కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి

**కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను పారదర్శకంగా అమలు చేయాలి**

**తెలంగాణ ప్రజా ఫ్రంట్‌రాష్ట్ర కో కన్వీనర్ బి.రమాదేవి**

**పెద్దపల్లి లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ 2 వ మహాసభలు**







**పెద్దపల్లి మే 17:**
కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను పారదర్శకంగా అమలు చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్‌రాష్ట్ర కో కన్వీనర్ బి.రమాదేవి డిమాండ్ చేశారు. శనివారంపెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ప్రజా ఫ్రంట్, పెద్దపల్లి జిల్లా 2 వ మహాసభలు జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య అధ్యక్షతన జరిగింది.సమన్వయ కర్తగా గాండ్ల మల్లేశం వ్యవహరించాడు. వక్తలుగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ మంథని సంజీవ రావు, పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి లు మాట్లాడారు.తెలంగాణ ప్రజా ఫ్రంట్‌రాష్ట్ర కో కన్వీనర్ బి. రమాదేవి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కమిటీ సింగరేణి ఓపెన్ కాస్ట్ ల విధ్వంసానికి వ్యతిరేకం గా, ఇటుక బట్టీలలో ఒరిస్సా కార్మికుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా దళితులపై, మైనారిటీ వర్గాల పై దాడులకు వ్యతిరేకంగా, రాజ్య హింస కు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిందని అన్నారు. నాయకులు కామ్రేడ్ బెల్లి లలిత, మద్దిలేటి, నల్ల వసంత్, ఆకుల భూమన్న, గద్దర్ అమరత్వం తో ప్రజా ఉద్యమాలు ఉధృతంగా జరిగాయన్ని అన్నారు.1947 లో దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తెలంగాణ కు రాలేదని సాయుధ పోరాటాల వల్లనే నైజం నుండి ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నారని,1969 లో 370 మంది ఉద్యమకారులు అమరత్వం చెందారని అన్నారు.
2004 లో శాంతి చర్చలు జరిగాయి. వరంగల్ ప్రణయ్ భాస్కర్ తెలంగాణ గురించి మాట్లాడితే చంద్రబాబు నోరు మూపించే ప్రయత్నాలు చేసాడు. తెలంగాణ గురుంచి మాట్లాడితే, ప్రజా కళా సమితి ద్వారా ప్రజా సమస్యలపై పాట పాడినందుకు బెల్లి లలిత క్కను 17 ముక్కలుగా నరికి చంపారని, గద్దర్ ను పోలీసు కాల్పులతో ఉద్యమం నుండి దూరం చేసే ప్రయత్నాలు ప్రభుత్వాలు చేశాయని అన్నారు. ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో జనసభ ఏర్పడిందని ఆ నాయకత్వాన్ని ప్రభుత్వం భయభ్రాంతులకు గురిచేసిందని అన్నారు.హైదరాబాద్ ను ఫ్రీ జోన్ గా చేయాలనీ ప్రభుత్వం భావించినప్పుడు గద్దర్ పిలుపుతో ఐక్య కార్యాచరణ ఉస్మానియా విద్యార్థులు చలో అసెంబ్లీ పిలుపు తో తెలంగాణ ఏర్పాటు కు మార్గం సులభమైందని అన్నారు.ఈ క్రమంలో డిశంబర్ 10 నా తెలంగాణ ప్రజా ఫ్రంట్ ప్రజా స్వామిక తెలంగాణ నినాదం తో ఆవిర్భావించిందని ఆమె అన్నారు. కోదండరాం ఆధ్వర్యంలో జేఏసీ ఏర్పడ్డ ప్రజలు టీపీఎఫ్ వెనకనే ఉన్నారని ఆమె అన్నారు.వరంగల్ డిక్లరేషన్ లో దళితులకు మూడు ఎకరాలు భూమి పంపిణీ చేయాలనీ, గిరిజనులు సాగుచేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ఓపెన్ కాస్ట్ లను రద్దు చేయాలనీ,రైతులు,కౌలు రైతులు,మహిళలు, విద్యార్థులు, అసంఘటిత కార్మికులు ఎదురుకొంటున్న సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తున్న క్రమంలో 22 ప్రజా సంఘాలతో పాటు తెలంగాణ ప్రజా ఫ్రంట్ పై నిషేధం విధించిందని అన్నారు.ఈ సందర్భంగా సభలో కింద తీర్మానాలను ప్రతిపాదించారు 1) కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను ఎత్తివేయాలని, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి, 2) తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లను అమలు చేయాలి, 3) కాల్వ శ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామం లో అన్యాక్రాంతం అయినా ప్రభుత్వ భూములను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలి ,4) ఓపెన్ కాస్ట్ లని రద్దు చేసి ఉపరితల గనులను పునారుద్దరించాలి, 5) పెద్దపల్లి జిల్లా లో శ్రమ దోపిడీకి గురవుతున్న ఇటుక బట్టి కార్మికులు ఎదుర్కొంటున్నా సమస్యలను పరిష్కరించాలి.అవినీతి, అక్రమణలపై సమగ్ర విచారణ జరిపించాలని తీర్మానించారు. **జిల్లా మహాసభల సందర్భంగా జిల్లా కమిటీ ఎన్నిక:అధ్యక్షులుగా** గుమ్మడి కొమురయ్యప్రధాన కార్యదర్శి గా పులిపాక రవీందర్ఉపాధ్యక్షులుగా గాండ్ల మల్లేశం సభ్యులుగా రాజు, అంజన్న, సుధాకర్ లు అయ్యారు. ఈ మహాసభల కార్యక్రమం లోపౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి,రైతు సంఘం నాయకులు ముడిమడుగుల మల్లన్న, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొంకూరి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రవి,విరసం కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్యదళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్, ఎరుకల రాజన్న, జైపాల్ సింగ్, పీక కిరణ్, పుల్ల సుచరిత, శ్రీపతి రాజగోపాల్‌గూళ్ల రాజు, బత్తారి ఆంజనేయులు, పొన్నం రాజమల్లయ్య, సుధాకర్, సరేందర్, రామిళ్ల బాపు, గట్టన్న, జగన్,బండి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సిఐ రామకృష్ణని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



**జమ్మికుంట, మే17:** జమ్మికుంట పట్టణ సీఐ సాధారణ బదిలీలో వరగంటి రవి బదిలీ కాగా అతని స్థానంలో నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన సిఐ రామకృష్ణ కి ఇల్లంతకుంట దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ దేశిని కోటి మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట తాజా మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారపల్లి బిక్షపతి, దేశిని రాధ -సదానందం,ఎలగంతుల సరూప -శ్రీహరి, పిట్టల శ్వేత - రమేష్,పొనగంటి సారంగం,కుదాడి రాజయ్య, గుల్లి పూలమ్మ- మొగిలి, దిడ్డి రామ్మోహన్, రవికంటి రాజు తదితరులు పాల్గొని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## వరి కొనుగోలులను వేగవంతం చేయాలి

**బిజెపి పార్టీ జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షుడు గూడెపు జనార్దన్ రెడ్డి**



**కాల్వ శ్రీరాంపూర్ మే 17:**
వరి కొనుగోలు కేంద్రాల్లో గల ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేపట్టి రైతులకు వెంటనే డబ్బులు చెల్లించాలని భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మీర్జంపేట్ మాజీ ఎంపిటిసి గూడెం జనార్దన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మంగపేట గ్రామంలో గల వరి కొనుగోలు కేంద్రాన్ని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజున సందర్శించారు కొనుగోలు కేంద్రాల్లో రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా నాయకులు ఎండి రఫీ మండల ఉపాధ్యక్షులు జంగ కిరణ్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి సల్పాల బాలకృష్ణ ఒర్పుల శ్రీనివాస్ నాయకులు ముల్కోజు వెంకటేశ్వర్లు మహేంద్ర చారి బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయం పై రైతులకు క్షేత్ర ప్రదర్శన



**ఇల్లందకుంట,మే17 :**
ఇల్లందకుంట మండలం రాచపల్లి కి చెందిన పసునూటి మల్లయ్య అనే రైతు తన ఎకరం పొలంలో నవధాన్యాలను నాటి సేంద్రియ వ్యవసాయం చేస్తుండగా డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ నవక్రాంతి ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో రైతులకు క్షేత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బీసీఐ ప్రాజెక్ట్ అసిస్టెంట్ మేనేజర్ మల్లేష్ మరియు క్షేత్ర సహాయకుడు రావుల రాకేష్ మాట్లాడుతూరైతులుకంది,పెసర,మినుములు,గోధుమలు,జబ్బెర,మొక్కజొన్న, శనగ, ఉలువలు,రాగులు,గోదుమలు,జొన్నలు వంటి 9 రకాల పప్పుదినుసులు,కలిపి ఎకరాకు సుమారు 10కేజీలు చేనులో చల్లుకుని, పూత దశలో నేలలో కలియదున్నాలని అన్నారు. తద్వారా నేలలో నత్రజని స్థిరీకరణ జరుగుతుంది అని, నేలలో నత్రజని 5-6%,భాస్వరం6-8%, పోటాష్10% వరకు లభ్యమవుతాయని. బోరాను,జింక్ వంటి సూక్ష్మ పోషకాలు పెరుగుతాయని తెలిపారు.. నేలలో సేంద్రియ కర్బనం పెరుగుతుందని, రసాయన ఎరువుల వాడకం తగ్గించవచ్చని తెలిపారు.ఈ పద్ధతి పాటించడం వలన తన చేనులో వానపాములు కూడా వృద్ధి చెందాయని రైతు మల్లయ్య వివరించ్చారు.. దీంతో భూమి సారవంతంగా మరి రసాయన ఎరువు లేకుండా పంట ఎక్కువ దిగుబడి తీయవచ్చని తెలిపారు.. ఈ కార్యక్రమంలో రాచపల్లి, మల్లన్నపల్లి పరిసర గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తొవ్వ
సామాన్యుని అవేదన అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి
SUNDAY .... DATE:18-05-2025,THOVVA NEWS PAPAER

# రైతన్న కన్నెర్ర .....

## తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలంటు రోడ్డెక్కిన రైతులు

### తోరూరు మండలం అమ్మాపురం లో రోడ్డు పైనే ధాన్యం తో నిరసనలు





తొవ్వ ,తోఋర్ ,మే 18:
తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ జిల్లా తోఋర్ మండలం అమ్మాపురం రైతులు శనివారం నిరసన చేపట్టారు . రెండు నెలలుగా ఐకేపీ సెంటర్లలో నత్తనడకన ధాన్యం కొనుగోలుచేస్తున్నారని అకాల వర్షాలకు సరైన రక్షణ ఇవ్వకపోవడం తో ధాన్యం తడిసి పోయాయని వాటిని కొనుగోలుచేయమని ఐకెపి కేంద్రం వారు చెబుతున్నారని మేము ఏమి అయిపోయిన ప్రభుత్వానికి అధికారులకు పట్టదా అని ఆవేదన వ్యక్తం చేశారు . ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తుతుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు .

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తేకఠిన చర్యలు

**ఎస్పీ శబరీష్**




తొవ్వ ,ములుగు ,మే 17:
ప్రశాంతమైన జిల్లాలో శాంతి భద్రతలు విఘాతం కలిగిస్తే క్షమించమని ములుగు ఎస్పీ శబరీష్ అన్నారు శనివారం ములుగు జిల్లాలో 20 మంది సీపీఐ మావోయిస్టు సభ్యుల అరెస్ట్,అదేవిధంగా 8 మంది మావోయిస్టు సభ్యుల లొంగుబాటు ను భారీ ఎత్తున ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ శభరీష్ తెలిపారు . మావోయిస్టులు స్వచందంగా లొంగిపోతే వారికీ పునరావాసం కల్పిస్తామని ప్రభుత్వ పథకాలను ఇప్పించడానికి కృషిచేస్తామని తెలిపారు




## భేషరతుగా తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి ...

**బహుజనమేధావి డాక్టర్ వివేక్**



తొవ్వ ,మహబూబాబాద్ మే 17:
జిల్లాలో అకాల వర్షాలతో రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని తడిసిన ధాన్యం వెంటనే ప్రభుత్వం కొనుగోలుచేయాలని బహుజన మేధావి డాక్టర్ వివేక్ అన్నారు , శనివారం సోషల్ మీడియా వేదిక ద్వారా జిల్లా లో ధాన్యం కొనుగోలు పై స్పందిస్తూ ఐకెపి కేంద్రాల్లో ప్రభుత్వం రైతులకోసం సరైన రక్షణ చర్యలు చేపట్టలేదని వర్షం తో తడవకుండా ధాన్యం కాపాడటానికి టార్పాలిన్ కవర్లు కూడా ఇవ్వడం లేదని రోజులు గా ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు పడిగాపులు పడుతున్నారని వారికీ కనీసం మంచి నీరు కూడా అందుబాటులో లేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇందిరమ్మ రాజ్యం అంటే ఇలానే ఉంటుందా అని ప్రశ్నించారు . ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగలు చేయాలని డిమాండ్ చేశారు ,

# ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటాం..

## బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ , మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు



తొవ్వ ,ప్రతినిధి ,మే 18: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను అండగా ఉండటానికి బిఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని . రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులను ప్రభుత్వం ఇబ్బందులు పాలు చేస్తుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించింది. కోకాపేటలోని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నేతలతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి పకడ్బందీ కార్యాచరణ రూపొందించేందుకు చర్చలు కొనసాగాయి. 18 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. అధికారంలోకి రాకముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం, డీఏ బకాయిలు, పీఆర్సీ వంటి ప్రధాన డిమాండ్లను పట్టించుకోకపోవడం, రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను కూడా సకాలంలో అందించకుండా సతాయించడం, ప్రశ్నించేందుకు ప్రయత్నిస్తున్న ఉద్యోగులపై వివిధ రకాలుగా ఒత్తిడి తేవడం వంటి అంశాలను ఈ సందర్భంగా ఉద్యోగులు, ఇతర నాయకులు కేటీఆర్, హరీశ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్, హరీశ్‌రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎల్లవేళలా ఉద్యోగుల ఆకాంక్షలు, హక్కులపై సానుభూతితో ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రధాన ప్రతిపక్షంగా, రాష్ట్ర ప్రభుత్వం లక్షల మంది ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తుంటే వారికి అండగా నిలవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. సమావేశం అనంతరం ఉద్యోగుల ఆకాంక్షల సాధనకు స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ప్రస్తుతం ఉద్యోగ సంఘాలకు నాయకత్వం వహిస్తున్న నేతలకు మద్దతుగా నిలవాలని, పార్టీలో ఉన్న ఉద్యోగ సంఘాల మాజీ నాయకులు, గతంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న రిటైర్డ్ నేతలను ఈ కార్యక్రమంలో కలుపుకోవాలని పార్టీ నాయకులు సూచించారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి:: జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

తొవ్వ మహబూబాబాద్, మే. 17



రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు . శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన పై కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారీ తో కలిసి రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన పై ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, బ్యాంక్ మేనేజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేయాలని అన్నారు. మండల స్థాయిలో పరిశీలించిన దరఖాస్తుల వివరాలను సంబంధిత బ్యాంకులకు తదుపరి చర్య నిమిత్తం పంపాలని తెలిపారు. అన్ని దరఖాస్తులను పూర్తిస్థాయిలో బ్యాంకర్లు, ఎంపీడీవోలతో పరిశీలన జరపాలని అన్నారు. పరిశీలన ప్రక్రియ వేగవంతం చేసి జాబితాను అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి.ఓ లు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడెం మండలం తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు ...




తొవ్వ ,మునుగోడు ,మే 17:
తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం పలువురు తహశీల్దార్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే గత అసెంబ్లీ ఎన్నికలకు (%ూాంంవఎశ్రీఎ జుశ్రీవఙ్ఱశీఅం%) ముందు ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లిన తహశీల్దార్లను ఎట్టకేలకు సొంత జిల్లాలకు తిరిగి పంపించారు .తమను సొంత జిల్లాలకు పంపాలని కొంతకాలంగా తహశీల్దార్లు కోరుతున్నారు. ఇటీవల సీఎం రేవంత్?రెడ్డిని కలిసి వినతిపత్రం కూడా ఇచ్చారు. ఈ క్రమంలో మల్టీ జోన్1 పరిధిలో 55 మంది తహశీల్దార్లను, మల్టీ జోన్ 2 పరిధిలో 44 మందిని ట్రాన్స్?ఫర్? చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో కూడా పలువురు తహశీల్దార్లు బదిలీ అయ్యారు. బదిలీలో భాగంగానే సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలంలో తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరిస్తున్న సంస్థాన్ నారాయణపురం మండలం లోని వాయిల పల్లి గ్రామ ముద్దుబిడ్డ శ్రీ జక్కర్తి శ్రీనివాసులు నల్గొండ జిల్లా మర్రిగూడెం మండలం తహసీల్దార్ కార్యాలయంకు బదిలీ అయ్యారు.

# డివిజినల్ పంచాయతీ రిటైర్డ్ అధికారి హనుమంత్ రెడ్డి కి నివాళి

**తొవ్వ ప్రతినిధి ,మే 17:**



ఉమ్మడి వరంగల్ జిల్లా మహబూబాబాద్ డివిజినల్ పంచాయతీ రిటైర్డ్ అధికారిమరణం తీరని లోటని అయన జిల్లా డివిజన్ పంచాయతీ అధికారిగా ఎనలేని సేవలు చేశారని మహబూబాబాద్ పూర్వ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మలిగిరెడ్డి సుధ, తెలంగాణ మున్సిపల్ సెంట్రల్ ఫోరం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగు రమేష్ అన్నారు . శనివారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ హనుమంత్ రెడ్డి గురువారం మృతి చెందగా అంత్యక్రియలు ఆయన స్వగ్రామం వరంగల్ నందు శుక్రవారం సాయంత్రం జరిగాయని . ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారన్నారు . హనుమంత్ రెడ్డి పంచాయతీ వ్యవస్థలో తన ఉద్యోగ నిర్వహణలో దాదాపుగా మహబూబాబాద్ లోనే కొనసాగించారని . మహబూబాబాద్ ఈవో పి ఆర్ డి గా డివిజనల్ పంచాయతీ అధికారిగా , ఉమ్మడి వరంగల్ జిల్లా పంచాయతీ అధికారి ఇన్చార్జిగా పనిచేశారు. ఆయన తన పదవి కాలంలో తోటి ఉద్యోగులకు సూచనలిస్తూ , ప్రభుత్వ నియమ నిబంధన మేరకు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలని తనదైన శైలిలో మంచి అధికారిగా మన్ననలను పొందారు. పదవి విరమణ అనంతరం ఉద్యోగుల శ్రేయస్సుకోసం నిరంతరం కృషి చేసేవారు. డివిజన్లో గ్రామపంచాయల అభివృద్ధికి ఆయన చెరగని ముద్ర వేశారన్నారు హనుమంత్ రెడ్డి మరణం పట్ల మహబూబాబాద్ పూర్వ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మలిగిరెడ్డి సుధ, తెలంగాణ మున్సిపల్ సెంట్రల్ ఫోరం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సింగు రమేష్, మున్సిపల్ గ్రామపంచాయతీ ఉద్యోగుల ప్రతినిధులు రామంచ సుధాకర్, ఆకుల కిషోర్ కుమార్, మంచాల నాగేశ్వరరావు, ఆరెల్లి శ్రీనివాస్, పెరుమాళ్ళ శ్రీనివాస్, కాంపెల్లి శ్రీనివాస్, తాళ్ల ఉపేందర్, మామిళ్ళపల్లి మోనాచారి, దడిగల నరసయ్య, భారత్ రమేష్, దండు వెంకట్ రాములు, పుచ్చికాయల రామచందర్, లింగాల వీరస్వామి, కడారి రామస్వామి, మున్సిపల్ మరియు గ్రామపంచాయతీ అన్ని తరగతుల ఉద్యోగులు తమ సంతాపాన్ని ఆయన కుటుంబ సభ్యులకు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం.

**బాలల చదువు భవతి కి వెలుగు అని నినాదంతో ముందుకు పోదాం...**

**బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్ర బోస్**

**తొవ్వ ప్రతినిధి ,మే 17**

బాలల చదువు భవతి కి వెలుగు అని నినాదంతో ముందుకు పోదామని బాలల చదువు భవతి కి వెలుగు అని నినాదంతో ముందుకు సాగిపోవాలని .బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్ర బోస్ అన్నారు . శనివారం కరీంనగర్ పట్టణంలో పత్రిక ప్రకటనద్వారా తెలియజేస్తూ విద్య నా హక్కు, బాల కార్మిక వ్యవస్థను అంతం చేద్దాం అని నినాదంతో ముందుకు పోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థులే నవనిర్మాణ వ్యక్తులుగా తయారు కావాలని బాలలు పని చేయించకుండా వారిని బదులుకు పంపి పలక బలపం పట్టేలా ప్రోత్సహించాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం బాల కార్మిక వ్యవస్థ రూపుమాపేందుకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు ఇటికబట్టిలు కార్ఖానాలు హెూటల్లో బాల కార్మికులచే పని చేయించుకుంటే కఠినమైన చర్యలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా మనమంతా కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు తల్లిదండ్రులు ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని బాల కార్మిక రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అందుకు అవసరమున్న నిధులు బడ్జెట్లో కేటాయించాలని ఆయన కోరారు పని మానేసిన బడికి వస్తున్న బాలలందరికీ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయాలని లేదా అందుబాటులో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో వీరికి ప్రవేశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలని ఆయన పేర్కొన్నారు

# రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి:

**జీఎం అరుణ్ కుమార్ జైన్,**



తొవ్వ డెస్క్ ,వరంగల్ మే 17: అమృత్ భారత్ పథకంలో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ లో చేపడుతున్న ఆధునికరణ పనుల్లో వేగవంతం పెంచాలని దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్, అధికారులను ఆదేశించారు శనివారం వరంగల్ స్టేషన్ పనులపై అధికారులతో సమావేశమై అభివృద్ధి పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈనెల 22న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా రైల్వే స్టేషన్ ప్రారంభించనున్న నేపథ్యంలో తగిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. వరంగల్ రైల్వే స్టేషన్ ను నూతన హంగులతో పునరుద్ధరించారు.ఎయిర్ పోర్టును తలపించే విధంగా వసతులు కల్పించారు. లిఫ్టులు ఎస్కలేటర్లు, ర్యాంపులు విశాలమైన ఫోటో బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. కాకతీయుల కళా వైభ వాన్ని ప్రతిబించే విధంగా నిర్మాణ శైలిని పూర్తి చేశారు. అత్యంత ఆధునికమైన వసతులతో ప్రయాణికులకు సేవలు అందించేందుకు వరంగల్ రైల్వే స్టేషన్ ముస్తాబైంది. అమృత్ భారత్ స్టేషన్స్ స్కీం కింద కేంద్ర ప్రభుత్వం 25కోట్ల నిధులతో భవ నాన్ని ఆధునీకరించారు.

శనివారం

10-05-2025

## తొవ్వ... మీ ఆరోగ్యం ... మీ చేతిలో

# అవిసె లతో ఆరోగ్యం

..



తొవ్వ హెల్త్ ,మే 17: ఆరోగ్యమే మహాభాగ్యం అన్న ఆర్య సూక్తిని అన్వయించుకొని మనం నిత్యం ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల ఆహారం తీసుకోవడం ఎంతో అవసరం చాలా మంది పోషకాలు పుష్కలంగా లభించే డ్రై ఫ్రూట్స్, నట్స్, పండ్లు వంటివి తమ డైట్?లో చేర్చుకుంటారు. కేవలం ఇవి మాత్రమే కాకుండా సీడ్స్? కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. అందులో ముఖ్యంగా అవిసె గింజల(%ఖీశ్రీంఞఇ ాపవవం%)ను తప్పనిసరిగా డైట్?లో చేర్చుకోవాలని సూచిస్తున్నారు. ఇవి చూడటానికి చిన్నగా కనిపించే ఈ గింజలు ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని వివరిస్తున్నారు. మరి వీటిని ఎలా తీసుకోవాలి? డైలీ తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఈ స్టోరీలో చూద్దాం.గుండె ఆరోగ్యం: ప్రస్తుత కాలంలో చాలా మంది గుండె జబ్బులతో బాధపడుతున్నారు. మారిన జీవనశైలి, ఆహార అలవాట్లు, వ్యాయామం లేకపోవడం వంటివన్నీ హృదయ సమస్యలకు కారణమవుతున్నాయి. అయితే గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో అవిసె గింజలు చాలా మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు. ఇందులోని ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు (ముఖ్యంగా ఆల్ఫా-లినోలెనిక్ ఆమ్లం) రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ (%ూణూ%) స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్?ను పెంచుతాయని చెబుతున్నారు. అందువల్ల వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా గుండె గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుందని వివరిస్తున్నారు.బరువు తగ్గించడంలో సహాయపడుతుంది : రోజూ క్రమం తప్పకుండా అవిసె గింజలు తినడం వల్ల బరువు నియంత్రణలో ఉంటుందని %చీఖఅశీఞఖశ్రీ ాఅఎతీఖతీఎ శీట ఎవఎఅఎఅఅవ% పేర్కొంది. వీటిని తినడం వల్ల ఎక్కువ సేపు కడుపు నిండిన అనుభూతి కలుగుతుందని, దీంతో తినాలనే కోరిక తగ్గుతుందని, ఫలితంగా బరువు పెరగని చెబుతున్నారు. అలాగే ఇందులో ఉన్న ఫైబర్ కారణంగా జీర్ణప్రక్రియ సజావుగా సాగుతుందని, మలబద్ధకం నుంచి ఉపశమనం పొందవచ్చునని నిపుణులు తెలియజేస్తున్నారు.రక్తంలో చక్కెర స్థాయి : అవిసె గింజలు తినడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయని %మీఖఎశీ జశ్రీఅఅఅఎ% పేర్కొంది. ఇందులో ఉండే ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని నిపుణులు వివరిస్తున్నారు. డయాబెటిస్?తో బాధపడుతున్నా వారు క్రమం తప్పకుండా అవిసె గింజలు తీసుకుంటే మంచిదని సూచిస్తున్నారు.అధిక రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది : అవిసె గింజలను తినడం ద్వారా రక్తపోటు నియంత్రణంలో ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. రోజూ అవిసె గింజలు తినడం వల్ల సిస్టోలిక్, డయాస్టోలిక్ ఒత్తిడి తగ్గుతుందని, వీటి వల్ల స్ట్రోక్, గుండె సమస్యలు వచ్చే అవకాశాలు తగ్గుతాయని చెబుతున్నారు. అవిసె గింజలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గడంతో పాటు ఒబెసిటీ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుందని %చీఖఅశీఞఖశ్రీ ాఅఎతీఖతీఎ శీట వీవఎఅఎఅఅవ% పేర్కొంది.క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది: అవిసె గింజల్లో లిగ్నాన్స్ అనే సమ్మేళనాలు ఉంటాయని, ఇవి యాంటీఆక్సిడెంట్?, ఈస్ట్రోజెనిక్ లక్షణాలను కలిగి ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఈ సమ్మేళనాలు క్యాన్సర్? ప్రమాదాన్ని తగ్గిస్తాయని పేర్కొంటున్నారు. ముఖ్యంగా రొమ్ము, ప్రోస్టేట్?, పెద్దపేగు, స్కిన్?, ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో అవిసె గింజల్లోని లిగ్నాన్స్? సహాయపడతాయని సూచిస్తున్నారు.ఎలా తినాలి: ఈ గింజలను పచ్చిగా తినడం కంటే కాస్త వేయించి, పొడిచేసుకుని తింటే మంచిదని నిపుణులు చెబుతున్నారు. వీటిని వేయించడం ద్వారా అందులో ఉండే హానికారక తొలగిపోతుందని చెబుతున్నారు. అలాగే మొలకెత్తించి తిన్నా కూడా మంచిదే అంటున్నారు.



